
# "కన్నతల్లీ-నిన్ను కడుపులో దాచుకోనా..!"

— పి. సత్యవతి

శరీరంలో శరీరం, రక్తంలో రక్తం, రూపానికి ప్రతి రూపం ఆ చిన్నారి జీవం. అప్పుడే కళ్లు విప్పిన కందు.

రత్నం తన కడుపు చించుకుని వచ్చిన ప్రాణాన్ని సంభ్రమంగా చూసింది. తాను అనుభవించిన కొద్ది సుఖం రూపు దిద్దుకుని వచ్చిన జీవాన్ని- పువ్వుల్నీ, వెన్నెల్నీ చూస్తే దుఃఖోపశమనం కలుగు తుంది.

వర్షం వెలిశాక తడి ఎండలో వొళ్లు ఆరబెట్టు కుంటున్న ప్రకృతిని చూస్తే పులకరింత కలుగు తుంది. వీటన్నింటికన్న ఎన్నో రెట్లు అందమైన, ఆనందదాయకమైన ఈ చిన్నారి చిరుజీవాన్ని చూసిన వేళ- మనస్సు పురివిప్పుకుని నాట్యం చెయ్యడంలేదు.



కారుమేఘాలు కమ్మి, ఇప్పుడో ఇంకాసేపటికో కురవడానికి సిద్ధంగా వున్న ఆకాశంలా వుంది.

అవును. ఒక్కొక్క చెమట బిందువూ ఒక్కో రూపాయిగా కష్టపడి, సంచెడు రూపాయిలు ప్రోగు చేసుకుని ప్రాణ సమానంగా దాచుకంటే- అవి నీవి కావు ఎవరికో ఇచ్చెయ్ అంటే ఎలా వుంటుంది? ఈ సామ్యం సరయినది కాదేమో! రూపాయిలకి జీవం లేదు. రత్నా నికి చదువు రాదు. ఆమె కథలూ, నవలలూ ఎప్పుడూ చదవలేదు. ఎక్కువ సినిమాలు చూడలేదు. భూవాలు ఉన్నాయి కానీ భాష లేదు. శరీరంలో రక్తం,

మెదడులో ఆలోచనా, హృదయానికి స్పందనా వున్న ప్రతి ప్రాణికీ భావాలుంటాయి- అనుభూతులుంటాయి భాష లేక-పోయినా.

రత్నం తన ప్రతిరూపాన్ని ఆత్రంగా గుండెకి హత్తుకుంది. ఆ స్పర్శ అమృతప్రాయం, ఆ లేలేత పెదవుల్ని తన వేలితో తడిమింది. ఆమె హృదయం వుప్పొంగింది. 'ఇది నాది-నాది-నా రక్తం- నా ప్రాణం- నా జీవితం ఖరీదిది-' ఆ భావనకి ఆమె కళ్ల నీళ్ల నిండాయి.

ముప్పై అయిదేళ్ల రత్నం- దేనికీ ఎన్నడూ కంటి తడి పెట్టని రత్నం- ఆడవాళ్లు కష్టపడ్డానికే పుట్టారని చాలా గాఢంగా నమ్మిన రత్నం. తను పుట్టింది ఎదుటివాళ్లని సుఖపెట్టడానికే అని నమ్మిన రత్నం ఇప్పుడెందుకో అలా అనుకోలేకపోతోంది. తన నమ్మకాలన్నీ తప్పేమో అనే అనుమానం వస్తోంది.

రత్నం పక్క మంచం కేసి చూసింది. ఇరవై నిండీ నిండని బాలింత పచ్చని మొహం, తల చుట్టూ ఎర్రని మఫ్లర్ చుట్టింది. అతను వచ్చేడు. ఆమెకి సంతాన భిక్ష పెట్టినవాడు- మెడలో మంగళసూత్రం కట్టిసంఘంచేత ఆమోద ముద్ర వేయించుకున్నవాడు. బిడ్డని ఎత్తుకుని చూసి చూసి మురుస్తున్నాడు. ఆ దృశ్యం చూస్తేనే చాలు ఎంత పుణ్యం వస్తుందో, దేవుడి పటానికి దండ వేసి, ''ఎంత బావుందీ అనుకుంటారు'' చాలామంది. కాని ఇలాంటి దృశ్యాల్ని పటం కట్టించరు ఎందుకో. దేవుడు ఆ ప్రేమలో తేడా? ఆ ఆనందంలో తేడా! రత్నం చూసింది. ఇంకా చూడాలనుంది, రత్నం తల్లి వచ్చింది.

''ఇంద కాఫీ త్రాగు. ఇవ్వాళ్టితో నీ కష్టాలు తీరిపోయాయి.''

రత్నానికి కాఫీ త్రాగాలనిపించలేదు. మూడు రోజుల ప్రసవ వేదన అనంతరం శరీరం భారంగా, చాలా నీరసంగా వుంది. కానీ, వంద సంవత్సరాల కఠోర తపస్సు అనంతరం భగవంతుని సాక్షాత్కారం అయి మోక్షం ప్రసాదింపబడ్డట్టు ఈ చిన్నారి చిట్టితల్లి తనకి సాక్షాత్కరించింది. చాలు! ఆకలి లేదు, నీరసం లేదు.

రత్నం తల్లి చాలా గంభీరంగా వుంటుంది ఎప్పుడూ- నవ్వడం మహాపరాధం అన్నట్టు ఆడవాళ్లు నవ్వకూడదని మనసా వాచా నమ్మిన మనిషి.



# విభవోన్నతి

శ్రీకరములు! సుమశరములు
రాకాశశి రాక, నీదు రాకయు మాకున్!
ఈ కాలగమనమునకే
సాకారము విభవ, నీదు సౌందర్యంబుల్!

వ్యాపించునోయి! నీ వరుదేరు వార్తలు
కదలి వచ్చెదు పిల్లగాలులందు!
కనిపించునోయి! నీ కమనీయ రూపంబు
చిగురుటాకుల చెట్టు చేమలందు!
వినిపించునోయి! నీ విశ్వమోహన గీతి
కోకిల జిగి గొంతుకోలునందు!
వికసించునోయి! నీ విమల స్వభావంబు
కులికెడు పూవుల గుండెలందు!

కామితము లిచ్చునీ ''సహకార'' ఫలము
చవుల నూరించు నీదు పచ్చడి పసందు
అంద చందాలు ప్రతి రూపమందు చిందు
విభవ! నీ పొందు కనువిందు విశ్వమందు!

— ఎం.పి. జానుకవి

''మాయదారి ముండ. ఎంత బావుందో'' అంది ఆవిడ. మాయదారి ముండ! నవ్వొచ్చింది రత్నానికి. ఆ పక్క మంచంమీద ఆవిడకి పుట్టిన బిడ్డ బంగారు తల్లి. ఇది మాయదారి ముండ. ''అమ్మా అది మాయదారి ముండ కాదు. బంగారు తల్లి. నిజం అమ్మా, అది నా కడుపులోంచి వచ్చింది. నాదమ్మా, నాది. నా స్వంతం'' అని చెప్పాలనిపించింది.

రత్నానికి మొదటినుంచీ అమ్మంటే భయం.

''కాఫీ త్రాగు'' అంది తల్లి.

రత్నం చాలా యాంత్రికంగా లేచి కూర్చుని ఆమె తెచ్చిన కాఫీ త్రాగింది. తల్లి మొహంలోకి చూసింది. అందులో అలసట, ఆవేదన కనిపించాయి. మూడు రోజులుగా తనని కంటికి రెప్పలా కాచింది, కంటి మీద కునుకు లేకుండా. అవును, తను ఆమె బిడ్డ. ఆమె రక్తంలో రక్తం.

''మొత్తానికి ఎలాగో వొడ్డున పడ్డావు. అయిదు నెలలాయె వూరొదిలి. ఇల్లూ వాకిలీ, మీ నాన్నా ఎలా వున్నారో ఏమో, ఎల్లుండి పథ్యం తిని రాత్రి బండిలో ఎక్కుదాం. అమెరికన్ ఆస్పత్రి దొరసానమ్మతో మాట్లాడాను. అంతా అయిపోయింది'' తల్లి కూడా కాఫీ త్రాగుతూ చెప్పింది.

ఆవిడ ప్రాణం కుదుట పడింది. ఇక రత్నం ఎప్పటికీ తమదే.

''మీ వదినె ఇల్లంతా ఓ కొలిక్కి తెచ్చుంటుంది. మన సామాన్లన్నీ ఆమె భాగంలో వేసుకుని వుంటుంది. మీ నాన్నకి తిన్నగా తిండి పెడుతోందో లేదో, తాగి ఆమైనే పడుంటున్నాడో'' ఆవిడ ఇల్లు, ఆవిడ మొగుడు-వాటి గురించి తలుచుకుంటుంది.

''పది రోజులు విశ్రాంతి తీసుకుని డాక్టరమ్మగారిని మళ్లీ పని అడుగు. బంగారమంటి పని'' అన్నది.

''ఇలాంటివి అందరికీ మామూలే. ఉప్పు కారం తినేటోళ్లకి తప్పుతుందా! మన జాగర్తలో మనం వుండాలి'' అన్నది.

రత్నం ఉలిక్కిపడింది. 'అమ్మా!' అనుకుంది. ఈ సంగతి అమ్మే కాదు, వదినె కూడా చెప్పింది. ''నీ చెల్లెలు సురీకాతం మాత్రం బయటికెళ్లి పని చేయదంలా. అదింకా సినిమాలవీ కూడా చూస్తుంది. నీలా ఇంత అసమర్ధంగావా?'' అని నవ్విందావిడ. అవును! గదిన్నర ఇంట్లో తడికె చాటున నువ్వూ- మీ ఆయనా నలుగురు పిల్లల్ని కనండి. నీ కంటే పెద్ద దాన్నయిన నేను ఆ తడికె అవతల పడుకుని నీ కిలకిలలూ, కలకలలూ వింటూ నెత్తిమీద చెంగు వేసుకుంటాము అనుకుంది రత్నం.


నవజ్యోతి నవ నవలావళి



అర్ధరాత్రి ఆడపడుచు
మైనంపాటి భాస్కర్
''ప్రతీకారం గురించి ఎప్పుడూ ఆలోచించకు. క్షమను గురించి అసలే ఆలోచించకు. అపకారిని అలక్ష్యం చేసి తీసుకోవడమే అసలైన ప్రతీకారం. అసలైన క్షమా భిక్షకూడా.''
ఆంధ్రభూమి వారపత్రిక సీరియల్

రు. 25/-

రు. 20/-

మరణ వాంగ్మూలం
నాకల సీతారామరావ్
''మంచికై జరిగే మరణాన్ని ఆపాలన్న మంచిహృదయాల ఆరాటమే 'మరణ వాంగ్మూలం'''
ఆంధ్రభూమి వార పత్రిక సీరియల్



నవజ్యోతి పబ్లికేషన్స్ ఏలూరురోడ్, విజయవాడ-2. ఫోన్: 74005

నువ్వేనా, నీ అత్త- అదే మీ అమ్మ. ముప్పై అయిదేళ్ల విధవ కూతుర్నీ, పాతికేళ్ల పెళ్లికాని కూతుళ్లనీ పెట్టుకుని తాగి వచ్చిన మగడితో వాళ్లెదటే సిగ్గు లేకుండా, ఓహ్ అవును లోకంలో ఇవన్నీ సహజం అని మాకు తెలీవా? తెలుసు.

డాక్టరమ్మగారి ౖడయివరు, నాయుడు తనని పెళ్లి చేసుకుంటానని అడిగితే "మా వంశంలో మారు మనుషులు లేవని" అతడిని తరిమికొట్టింది అమ్మ. ఎందుకు?

ఆ రోజు నాయుడు అన్నాడు "నువ్వు సంపాదించి ఇచ్చే నాలుగు వందల కోసం మీ అమ్మ ఇన్ని నాటకాలాడ్తా వుంది రత్నం. నీ చెల్లెళ్లు పైసా ఇంటికివ్వరు. అందుకని. నీ అన్న సరేసరి. నువ్వు పాడి ఆవువి కదా!" అని.

ఆ రోజు రత్నం నాయుడు మాట నమ్మలేదు. అమ్మ అంటే రత్నానికి భయమే కాదు. భక్తి కూడా. భక్తికి కారణం వుంది. చిన్నతనం నుంచి ఆవిడ ౖతాగొచ్చిన మగడి చేతిలో దెబ్బలు తినడం చూడ్డమే. దెబ్బలతో ఆవిడ ఒళ్ళు స్పర్శ జ్ఞానాన్ని సహితం కోల్పోవడం, ఆయన కొట్టినప్పుడల్లా ఆవిడ ఇన్ని దెబ్బలు తినీ తను ౖబతికేది పిల్లల కోసమేననడం- రత్నానికి బాగా జ్ఞాపకం.

# వాసంత సమీరం

ఏయెండకు యిగిరిపోతుంది
తరువు హరిత హరి చందనం?
ఎంత తోడితే తరిగిపోతుంది
సాగర జలాక్షయ యక్ష ధనం?

ఏ తమోరాశి, పశ్చిమ వారాశి ద్యుమణిని
కబళిస్తే ఆగుతుంది ఉదయం?
ఎన్ని అడ్డంకులు ఎదురయితే
దాగుతుంది ౖపేమ హృదయం?

ఎన్ని కత్తి వేటులకు తనువొగ్గి
చిగురించదు ని౹ద గన్నేరు?
ఎన్ని నాసికా౹గాలు ఆ౹ఘాణిస్తే
పరిమళాన్ని కోల్పోతుంది పన్నీరు?

ఎన్నిసార్లు తడిపితే ఆరదు అంబరం?
ఎంత వర్షిస్తే తీరుతుంది మొయిలు సంబరం?
చేదిన కొద్దీ వూరే ఊట బావి నీరు ధర్మం
దుశ్శాసనాదులకేం తెలుసు అక్షయ వ౹స్త్రాల మర్మం?


ఆశా భంగాల గాలులకు ఆరిపోదు మణిదీపం
లక్ష్యాన్ని సాధింపనిదే వి౹శమించదు వీర చాపం
నిరంతర ధర్మ యుద్ధాన్ని సాగించే కవి హృది
అక్షర తూణీరం


ఎన్ని శిశిరాలను తరిమికొట్టదు వాసంత సమీరం?

— పైడిపాల

అమ్మని కాదని ఏ పనీ చెయ్యలేని బలహీనత రత్నానిది. పది కాసుల బంగారం, రెండు పట్టు చీరెలు, వుండడానికి స్వంత ఇల్లు వున్నాయని, రెండో పెళ్లివాడికి రత్నాన్నిచ్చి అంటగట్టినా కిమ్మనలేదు. అతగాడి క్షయ వ్యాధికి ఆ పది కాసుల బంగారమూ ఆహుతై పోయింది. అతని పెద్ద భార్య కొడుకు ఇల్లు ఆ౹కమించుకుని రత్నాన్ని తోలేసేడు బయటికి. రత్నం ఒంట్లో బలం- ఆమె సంపాదించే డబ్బు ఎవరికి చేదు. రత్నం బుద్ధిమంతురాలు. చాటు తిళ్లూ,తిరుగుళ్లు లేవు.వచ్చిన జీతం పైసాతో సహా అమ్మ చేతిలో పోసేది. రత్నం విధవై తిరిగొచ్చిన వేళ మంచిది. రెండు పూటలా తిండికి కరవు లేదు. కట్టుకోవడానికి డాక్టరమ్మగారి పాత చీరెలు వుండనే వున్నాయి. రత్నం నిజంగా అమ్మ పాలిట రత్నం. అలా సాగింది జీవనం. నాయుడు రత్నానికి రోజూ చెప్పేవాడు- పెళ్లి చేసుకుని ఇల్లు ఏర్పాటు చేసుకోమని. తన అన్న పిల్లలే తన పిల్లలు. తన చెల్లెళ్లే తనని మాస్తారు అనుకునేది రత్నం. పెద్ద చెల్లెలు సూరీడు పొచి పని చేసినా జీతం అమ్మకివ్వదు. అక్కడ పెట్టింది అక్కడే తింటుంది. కనీసం ఓ గుడ్డ ముక్కయినా ఇవ్వదు. రెండోది సరేసరి.. అన్న సంపాదన వదినగారి సినిమాలకీ, చీరెలకీ సరి. పిల్లలకి పుస్తకాలు, బడి జీతాలు వుండనే వున్నాయి. వదినె పని చెయ్యదు. అన్న మూఠ కూలీ అయితే ఆవిడకి పని చేయనవసరం లేదట. వాళ్లు వేరే వండుకుంటున్నారు. అయినా రత్నానికి ఎప్పుడైనా డాక్టరమ్మ గారిచ్చే పిండివంటలవీ వాళ్లకే ఇస్తుంది. ఇలా సజావుగా సంపాదిస్తూ అమ్మకీ, అన్న బిడ్డకి పెడుతూ పరోపకారమే జీవనంగా ౖబతుకుతున్న రత్నం జీవితం మలుపు తిరిగింది- ఒక రోజు-

తను అందంగా వుంటానని, తన వొంట్లోనూ వొంపుసొంపులున్నాయనీ, అవి చాలా మందిని ఆకర్షిస్తాయని రత్నం ఎప్పుడు ఆలోచించలేదు. ఉన్న నాలుగు చీరెల్లూ శు౹భంగా వుతుక్కొని, సబ్బుతో స్నానం చేసి,





తల దువ్వుకుని ముడివేసుకుని, పనిలోకి తల వంచుకుని రావడమే తెలుసు. శుభ్రంగా లేకపోతే డాక్టర్ వూరుకోదు.

డాక్టరుగారి మరిది గారొచ్చేరు. వారు ఏదో పని మీద పది రోజులున్నారు. పెద్ద డాక్టరుగారు లేరు. ఆయనేదో పనిమీద ఎక్కడికో వెళ్లారు. అమ్మగారు ఆస్పత్రికి వెడతారు. వంటా వార్పూ పనీ అంతా రత్నమే. నాయుడు పెళ్లాడతానన్నాడే కాని రత్నం అంద చందాలెప్పుడూ వర్ణించలేదు. కళ్లలోకి చూసి నవ్వ లేదు. కబుర్లు చెప్పలేదు. కాని మరిదిగారు వదినె గారు ఆస్పత్రికి వెళ్లగానే. రత్నం వెనక తిరిగేవారు. రత్నం స్థితికి ఆయన మనసు కరిగి నీరైపోయింది.

ఆయనలా జారి పడీ పడీ శారీరక సుఖం అంటే ఏమిటో మర్చిపోయిన రత్నానికి దాన్నిగురించి బోధించి. చవి చూపించి ఆమెని ఉద్ధరించి వెళ్ళిపోయారు. సుఖం ఎప్పుడూ సుఖమే. దాని పర్యవసానం ఇదీ అని తెలిసి ఉలిక్కిపడింది రత్నం. రత్నం పెరట్లో వాంతి చేసుకోవడం, పని మీద ధ్యాస పెట్టక కూరలవీ మాడ్చడం డాక్టర్‌గారు చూడనే చూశారు. ఆవిడ రత్నాన్ని నిలదీసి ప్రశ్నించడానికి తీరిక చేసుకునే వేళకి తరుణం మించి పోయింది. ఎవరూ ఏమిటీ అని ఆవిడ అడగలేదు.


''ఇలా ఎందుకు చేశావు రత్నం. కొంచెం ముందు చెప్పంటే బావుండేది కదా!'' అని విచారించింది. ఇంట్లో రభస. తిట్లు- చివాట్లు, కన్నీళ్లు ఓ రెండు నెలలు ధారావాహికంగా సాగాయి.

''రత్నం కడుపు ఎత్తుగా వుందేం''- అని ఎవరో ఒక రోజు అడగనే అడిగారు.

''దీన్ని తీసుకుని మా తమ్ముడూరుకు పోయి పురుడు పోసుకుని వస్తాను. అక్కడ అమెరికన్ ఆస్పత్రిలో పిల్లని ఇచ్చేసి వస్తాను''- అని రత్నాన్ని తీసుకొని ఊరు కాని ఊరు వచ్చింది రత్నం తల్లి.

ఆవిడకి ఏళ్ళు పైబడుతున్నాయి. చూపు మందగిస్తోంది. ఇద్దరు కూతుళ్ళు చెప్పిన మాట వినరు. కొడుకు తన సంగతి చూడడు. మగడు సరేసరి. అతనింకా


# నమ్ముతారో లేదో జపానులో దోమల బెడద!



క్రొత్త తరహా దోమలు ప్రతిచోట తయారు. అన్ని వేళల్లో హాజరు. పాతరకం పద్ధతులు పనికి రావిక. జపాను వారి క్రొత్త విధానం వచ్చింది. 'స్లీప్ వెల్ దోమల నివారణ'లో దోమలు దూరమవటం కాదు. కుట్టలేవు! దీని కన్పించని సన్నటి పొగ పసి పిల్లలకు సైతం నిరపాయకరం దోమలకు ప్రాణాంతకం!


వాడిన వారికి కమ్మటి నిద్ర! వాడకుండా ఇంతకాలం ఎలా బ్రతికామా అన్పించి తీర్తుంది.

## స్లీప్-వెల్
దోమల నివారణ

స్లీప్ వెల్ హీటరుతో 9 మ్యాట్లు ఉచితం.

బలమైన దోమలకు ఘాటైన పోటీ


సాంకేతిక సలహాదారులు: సుమిటోమా కెమికల్స్, జపాను.




తయారు చేయువారు: సిల్వర్ స్పార్క్ ప్రై. లిమిటెడ్. 108, కంచన్ హౌస్ (మిలన్ సినిమా ఎదుట), న్యూ ఢిల్లీ-110 015. ఫోను: 5436583.

associated/ SS/188 T.e

WELL-SEASONED
CHEMICALLY PROCESSED
FACTORY MADE
DOORS & WINDOWS



NOVOPAN AUTHORISED CONVERTERS

RICH WOOD
PRODUCTS PRIVATE LIMITED

Office: Door No 27 23 153
(Near Navrang Talkies)
Gopal Reddy Road Governorpet
Phone: 72165 Vijayawada 520 002

రెండు మూడేళ్ళకన్నా బ్రతకడు. రత్నమే ఆవిడకి గతి.

తమ్ముడూర్లో ఐదు నెలలాయె వచ్చి. వచ్చిన పని అయింది.

రత్నం తల్లి మంచానికి ఆనుకుని కళ్ళు మూసుకుని పడుకుంది.

రత్నం బిడ్డని మళ్ళీ చూసింది.

తప్పు చేస్తే కలిగిన ఫలితమా ఇది!

నవ్వొచ్చింది రత్నానికి. తప్పంటే ఏమిటో మరి. ఇది తప్పు ఫలం కాదు తపస్సు ఫలం. దీన్ని మళ్ళీ కడుపులో దాచేసుకుంటేనో. అవును. కడుపులో వుంటే తన చిన్ని చిన్ని కాళ్ళతో తంతూ, అటూ ఇటూ తిరుగుతూ, పులకరింతలు పెడుతూ అక్కడే హాయిగా, క్షేమంగా తల్లి దగ్గరుండేది. అసలు బయటికెందుకొచ్చినట్టు? ఏం బావుకోవాలని? తొమ్మిది నెలలే కాదు, తొమ్మిది తొమ్మిదులైనా మోయవచ్చు. భారమేం లేదు.

"బిడ్డకు పాలిచ్చేవా?" అన్నది నర్సు అప్పుడే వచ్చి.

రత్నం తల వూపింది లేదన్నట్టు.

"ఇవ్వు" అని మంచం మీద కూర్చుంది.

'ఈ అనుభవం ఎలా మర్చిపోను. దీన్ని విడిచి నేనెలా వుండను' అనుకుంది రత్నం.

అందరికీ నేను- అమ్మకి- చెల్లెళ్ళకి- వదినెకి- వదినె పిల్లలకి-

నా కెవరు? నా స్వంతం ఎవరు? నా వస్తువు నా ప్రాణాన్ని ఎవరికో అప్పగించి- పరాయివాళ్ళ పంచన బ్రతకాలా నేను? అనుకుంది రత్నం. చీకటి పడుతూన్న కొద్దీ రత్నం గుండె బరువైంది. చిన్ని చిన్ని కాళ్ళు- చిన్నారి కళ్ళు, బుల్లి పెదవులు, మెత్తని పట్టు జుత్తూ, తనది తనది అని గుండె ఘోషిస్తోంది.

రోజు గడిచింది. రత్నం పథ్యం తింది.

"వాళ్ళు పిల్లల్ని బాగానే చూస్తారంటలే. ఎవరికైనా మంచివాళ్ళకి పెంపకం కూడా ఇస్తారంట. దిగులు పడమాక. మహా మహా గొప్పోళ్ళ బిడ్డలే ఇలాంటి పన్లు చేస్తారు. మనం ఓ లెక్కా ఏమిటి?" అంది తల్లి.

రెండు కాళ్ళు జాపి వాటి మీద పాపని బోర్లా పడుకోబెట్టి నులివెచ్చని నీళ్ళు పోసి, తెల్లని తువ్వాలుతో తుడిచి, సాంబ్రాణి పొగ వేసి, పౌడరు అద్ది, బొట్టూ-కాటుకా దిద్ది ఉయ్యాలలో వేసి వూపితే- వూపితే-

డాక్టర్ గారి పెద్ద పాపని రత్నమే పెంచింది. అన్న కూతుర్నీ, కొడుకునీ రత్నమే పెంచింది.

"రేపీపాటికి రైల్లో వుంటాం-" అంటోంది తల్లి. మళ్ళీ చీకటి పడింది.

"కంటి నిండా నిద్రపో రత్నం. తెల్లారి త్వరగా లేచి అమెరికన్ ఆస్పత్రికెళ్ళాలి. అక్కడ పని పూర్తి చేసుకొని ఎనిమిది గంటల పాసెంజర్‌లో ఎక్కితే మధ్యాహ్నానికి మన వూరెడతాం."

రత్నం తల్లికేం జవాబు చెప్పలేదు. ఆవిడ బట్టలన్నీ రెండు సంచుల్లో సర్దింది. మంచం ప్రక్కగా పాత చీరె వేసుకుని పడుకుని నిద్రపోయింది. రేపటితో మళ్ళీ కష్టాలు గట్టెక్కుతాయి. రత్నం పనిలోకెడుతుంది. ఇల్లు జరుగుతుంది. ముసలాడు పని చేసినా, వెయ్యకపోయినా, త్రాగినా తన్నినా రత్నం తనకి అండ.

కాకుల కలకలకి ఉలిక్కిపడి నిద్ర లేచింది రత్నం తల్లి. అప్పుడే తూర్పు తెల్లవారింది. రత్నాన్ని లేపి ముఖం కడిగించి తయారుచెయ్యాలి అనుకుంటూ కళ్ళు నలుముకుని లేచి, ప్రక్క చీరె మడత వేసింది. తల క్రింద సంచీ లేదు. దాని కోసం వెతుకుతూ మంచం కేసి చూసింది. మంచం మీద రత్నం లేదు. పాప కూడా లేదు.

రత్నం బాత్‌రూంలోనూ లేదు, ఆస్పత్రి బయటా లేదు.

మంచం ప్రక్కన రెండవ సంచి వుంది. ఆ సంచిలో తన బట్టలు మాత్రం వున్నాయి. ఆవిడ ఆత్రంగా డబ్బు సంచీ కోసం చూసింది. డబ్బు సంచి వుంది. కాని అందులో తన రైలు ఛార్జీకి సరిపడ పాతిక రూపాయిలు మాత్రం వున్నాయి. రత్నం సంపాదనలో తను జాగ్రత్తగా దాచిన నాలుగు వందలు లేవు. ఆవిడ గుండె బాదుకుంది. ఏడ్చింది.


"ఆస్పత్రిలో గొడవేమిటి?" అన్నారు ఆస్పత్రి నడిపే డాక్టరుగారు.

"రత్నం అనే పేషంటు పిల్లని తీసుకుని మాయం అయిందట" అన్నది గదులు చిమ్ముతూ పనిమనిషి.

"ఎవరి పిల్లని?" అన్నారు కంగారుగా డాక్టర్‌గారు..

"ఆమె పిల్లనే" అని సమాధానం

# పిచ్చి పిలుపు



గురిలేని కాల్పుల క్రూరవాదపు నెత్తు
ధారలేమో, 'ఉమ్మనీరు' కాగ
కరవు రక్కసి కోరకెరయైన ప్రజ, 'చావు
కేక'యే నీ పుట్టుకేక కాగ
ప్రత్తి రైతన్నల భార్యల సూత్రముల్
పెరిగి, నీ 'మెడబడ్డ ప్రేగు' కాగ
క్రొత్త 'బడ్జెట్'లోన కురిసిన వడ్డింపు,
నీకు చల్లిన 'కలినీళ్లు' కాగ

కాల రాక్షసి కడుపు చీకటి గృహాన
అరువదేడులు పడియుండి, ఆ 'తమస్సు'
చీల్చుకొని బైట పడినట్టి చిన్ని శిశువ!
విభవ వత్సర! నీకిదే పిచ్చి పిలుపు!

పచ్చడి అన్నమైన కడు భారమెయై విలపించు గేస్తుకున్
పిచ్చి వసంతమే మొరుగబెట్టును? కష్టకొనంగ పయ్యెదన్
తెచ్చుటకేనశక్తుడగు దీనుని బిడ్డకు, ప్రాయపున్ సిరుల్
వచ్చుట ముచ్చటేమగును? వద్దనపోవు గదా వయః ప్రభల్

రావయ్యా! విభవాబ్ద నాథ! కవితా రమ్యాక్షర శ్రేణికా
శ్రీ వాల్లభ్య మెలర్ప నీ ఘనత వర్ణింతున్ ధరిత్రీ జన
స్వావష్టంభ నితాంత అకార్య ధిషణా సంహార ధీరుండవై
తావుల్ చిమ్మెడు శాంతి పూవుల ధరోద్యానమ్మునన్ నింపగా!

— డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్